


షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక




సంపుటి : 2 సంచిక : 155 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 19 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 155 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 19 April 2025 PAGES : 8 PRICE : 3/-


## భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు..

- ప్రధాని మోదీ ఏమన్నారంటే..!
- భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా పేర్కొన్న ప్రధాని
- ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రత్యేక పోస్టు



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 18)**

భారతీయులు ఎంతో పవిత్రంగా భావించే భగవద్గీతకు యునెస్కో గుర్తింపు దక్కింది. భగవద్గీతతో పాటు భరతముని రాసిన నాట్య శాస్త్రానికి కూడా ఈ గుర్తింపు దక్కడం విశేషం. భారతదేశ సాంస్కృతిక, తాత్విక వారసత్వానికి చారిత్రాత్మక గుర్తింపుగా వీటికి యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో చోటు దక్కింది. భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు దక్కడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. మిగతా 2లో

# ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

**భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు**
**స్వాగతించిన పవన్ కల్యాణ్**
**భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని వెల్లడి**
**మన ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధృవీకరణ అవసరం లేదని వివరణ**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 18)**

భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసాన్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి



## వచ్చే మార్చి నాటికి నక్సలిజం అంతం



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 18)**

సీఆర్పీఎఫ్ వ్యవస్థాపక దినోత్సవాల పరేడ్‌లో అమిత్ షా పునరుద్ఘాటన

నీమచ్ (మధ్యప్రదేశ్): దేశంలో ప్రస్తుతం నాలుగు జిల్లాలకే పరిమితమైన నక్సలిజాన్ని వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తిగా తుడిచిపెడతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. మావోయిస్టుల ఏరివేత మిషన్‌కు సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) వెన్నెముకగా నిలిచిందని ప్రశంసించారు. మధ్యప్రదేశ్‌లోని నీమచ్ జిల్లాలో గురువారం నిర్వహించిన సీఆర్పీఎఫ్ 86వ వ్యవస్థాపక దినోత్సవాల పరేడ్‌లో ఆయన మాట్లాడారు. ఏటా మార్చి 19వ తేదీన సీఆర్పీఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం జరుగుతుంది. ఈసారి ఈ దినోత్సవాలకు కొనసాగింపుగా గురువారం పరేడ్ నిర్వహించారు.

'నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో సీఆర్పీఎఫ్ 400కు పైగా ఫార్వర్డ్ ఆపరేటింగ్ క్యాంపులను ఏర్పాటు చేసింది. ఫలితంగా ఆ ప్రాంతాల్లో మావోయిస్టుల హింసాత్మక ఘటనలు 70శాతానికి పైగా తగ్గి ఇప్పుడు ముగింపు దశకు చేరాయి. దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడంలో సీఆర్పీఎఫ్, అందులోని కోబ్రా బెటాలియన్, సీఏపీఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. కూంబింగ్‌కు కోబ్రా కమాండోలు వస్తున్నారని తెలిస్తే మావోయిస్టులు వణికిపోతున్నారు. కశ్మీర్ లోయలో ఉగ్రవాదులతో పోరాడటంలో, ఈశాన్య ప్రాంతంలో శాంతిని నెలకొల్పడంలో, నక్సలైట్ల ఏరివేతలో, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో సీఆర్పీఎఫ్ సేవలు అసమానమైనవి. దేశం కోసం సీఆర్పీఎఫ్‌లో ఇప్పటి వరకూ 2,264 మంది ప్రాణ త్యాగాలు చేశారు. దేశ పురోగతిలో వారి త్యాగాలు మరువలేనివి' అని అమిత్ షా పేర్కొన్నారు. మిగతా 2లో



## ఆ దేశంలో తొలి ఏటీఎం..

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 18)**

మన దేశంలో ఏటీఎం ప్రారంభించాలంటే ఏ బ్రాంచి మేనేజరో, ఇతర అధికారో వెళ్తారు. కానీ, పసిఫిక్ సముద్రంలోని ఓ ద్వీప దేశంలో దీని ప్రారంభోత్సవానికి.. ఏకంగా ప్రధానే హాజరయ్యారు. పెద్ద కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఎందుకంటే ఆ దేశంలో అదే తొలి ఏటీఎం మరి. అదే తువాలు దేశం. ఇది ఆస్ట్రేలియా-హవాయి మధ్య తొమ్మిది ద్వీపాలతో కలిసి ఏర్పడింది. దాదాపు 11,200 మంది జనాభాతో 10 చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఈ దేశం ఉంది. ఇక్కడ ఏప్రిల్ 15న తొలి ఏటీఎం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రధాని ఫెలెటి టెయో స్వయంగా హాజరయ్యారు. దేశ చరిత్రలో ఇది చెప్పుకోదగ్గ మైలురాయిగా అభివర్ణించారు. ఇది దేశానికి గొప్ప విజయమని.. మార్పునకు అవసరమైన కీలక స్విచ్ అని వక్తలు అభివర్ణించారు. పసిఫిక్ టెక్నాలజీ లిమిటెడ్ సంస్థ దీని తయారీకి నేషనల్ బ్యాంక్ ఆఫ్ తువాలుకు సాయం చేసింది. ఇటీవల కాలంలో సముద్ర మట్టాలు పెరిగి తమ భూభాగం కనుమరుగు అవుతుండటంతో తువాలు రెండేళ్ల క్రితం కీలక నిర్ణయం తీసుకుంది. భావి తరాలకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేలా డిజిటల్ దేశంగా మారేందుకు మిగతా 2లో

## అమెరికా గోల్డెన్ డోమ్‌కు.. మస్క్ సబ్‌స్క్రిప్షన్ మోడల్..



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 18)**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించిన క్షిపణి రక్షణ వ్యవస్థ 'గోల్డెన్ డోమ్' ప్రాజెక్టుకు సంబంధించి ఎలాన్ మస్క్ సంస్థ ఓ షాకింగ్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. స్పేస్‌ఎక్స్ ఈ ప్రాజెక్ట్ పొందేందుకు సాఫ్ట్‌వేర్ తయారీ సంస్థ పలాంట్రి పీఎల్‌టీఆర్.ఓ, డ్రోన్ నిర్మాణ కంపెనీ ఆండురిల్‌తో కలిసి బిడ్ వేయాలని భావిస్తోంది. ఈ కంపెనీల వ్యవస్థాపకులు మొత్తం రాజకీయంగా ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారులు. ప్రస్తుతానికి ఈ గోల్డెన్ డోమ్ ప్రాజెక్టు ప్రాథమిక దశలోనే ఉన్నా.. పెంటగాన్ మాత్రం స్పేస్‌ఎక్స్ గ్రూప్ విషయంలో సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మూడు కంపెనీల ప్రతినిధులు ఇప్పటికే ట్రంప్ కార్యవర్గం, పెంటగాన్‌లోని అధికారులతో భేటీ అయి వారి ప్లాన్‌ను వెల్లడించినట్లు సమాచారం. భూగోళంపై క్షిపణుల కదలికలను తక్షణం గుర్తించేలా దాదాపు 400 నుంచి 1000 ఉపగ్రహాలను మోహరించాలన్నది వీరి ఉద్దేశం. ఇవికాకుండా అమెరికా వైపు వస్తున్న ముప్పుపై దాడి చేసేందుకు మరో 200 క్షిపణులు, లేజర్ ఆయుధాలను మోహరించాలని పేర్కొన్నారు. కాకపోతే ఉపగ్రహాలను ఆయుధీకరించే ఈ ప్రాజెక్టులో మాత్రం స్పేస్‌ఎక్స్ భాగం కాదు. మరోవైపు ఈ వార్తలపై స్పందించేందుకు మస్క్ నిరాకరించారు. ఇక పెంటగాన్, పలాంట్రి, ఆండురిల్ కూడా మౌనం వహించాయి.

**క్షిపణి రక్షణ వ్యవస్థకు సబ్‌స్క్రిప్షన్ మోడల్..**

గోల్డెన్ డోమ్‌కు సంబంధించి స్పేస్‌ఎక్స్ ఓ అసాధారణ ప్రతిపాదనను పెంటగాన్ ముందుంచినట్లు సమాచారం. ఈ క్షిపణి రక్షణవ్యవస్థకు సబ్‌స్క్రిప్షన్ మోడల్ అమలుచేయాలని కోరినట్లు తెలుస్తోంది. ఈ టెక్నాలజీని ప్రభుత్వం వాడుకొన్నందుకు నగదు చెల్లించాలన్నది దీని సారాంశం. ఇంత భారీ రక్షణ ప్రాజెక్టులో ఇలాంటి చెల్లింపుల విధానంపై కొందరు అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశాలపై స్పేస్‌ఫోర్స్‌కు చెందిన జనరల్ మైఖెల్ గ్యాట్లిన్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ ప్రాజెక్టులో భాగమయ్యేందుకు దాదాపు 180 కంపెనీలు ఆసక్తిగా ఉన్నట్లు పెంటగాన్‌కు తెలిపాయి.

**ఎక్స్‌లో స్పందించిన మస్క్..**

క్షిపణి రక్షణ వ్యవస్థ ప్రాజెక్టులో స్పేస్‌ఎక్స్ భాగస్వామి అవుతోందన్న వార్తలపై మస్క్ ఎక్స్ వేదికగా స్పందించారు. "దీనికి (గోల్డెన్‌డోమ్) సంబంధించిన ఎటువంటి కాంట్రాక్ట్ కోసం స్పేస్‌ఎక్స్ ప్రయత్నించడం లేదు. మానవజాతిని అంగారక గ్రహం పైకి తీసుకెళ్లడం మీదనే మా దృష్టి ఉంది. ఇక అధ్యక్షుడు ఈ విషయంలో సాయం చేయమంటే.. మేము చేస్తాము. అయినా కానీ, ఇతర కంపెనీలు కూడా ఈ పని చేయగలవు" అని పోస్టు చేశారు.

## ఏపీలోని మహిళా ఉద్యోగులకు తీపి కబురు.. ప్రభుత్వం కీలక ఉత్తర్వులు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 18)**

ఏపీలోని కూటమి ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు తీపి కబురు చెప్పింది. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉద్యోగినులు ప్రసూతి సెలవులు తీసుకున్నా ప్రొబేషన్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపింది. ఈ మేరకు ప్రసూతి సెలవులను మిగతా 2లో

## రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి

**గుంటూరులోని రియలెస్టేట్ వెంచర్ లో రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించిన రఘురామ**
**రతన్ టాటా గొప్ప మానవతావాది అని కొనియాడిన డిప్యూటీ స్పీకర్**
**ఆయనకు భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే మోదీకి లేఖ రాశానని వెల్లడి**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 18)**

దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటాను అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించాలని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కోరారు.



గుంటూరులోని ఓ రియలెస్టేట్ సంస్థ నూతన వెంచర్ లో రతన్ టాటా విగ్రహాన్ని రఘురామ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని, గొప్ప మిగతా 2లో

# రాష్ట్రపతిని సుప్రీంకోర్టు ఆదేశించజాలదు

**ప్రజాస్వామ్య శక్తులపై అణు క్షిపణిని ప్రయోగించరాదు**
**జడ్జీలు సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారా?**
**ఏం జరుగుతోంది.. ఎటు వెళ్తున్నాం?**
**జీవితంలో ఇలాంటివి చూడాల్సి వస్తుందనుకోలేదు**
**ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ తీవ్ర వ్యాఖ్యలు**

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 18)**

రాష్ట్రపతి ఫలానా సమయంలోగా నిర్ణయాలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించజాలదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ స్పష్టంచేశారు. పరిశీలన నిమిత్తం గవర్నర్లు పంపిన బిల్లులపై మూడు నెలల గడువులోగా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇటీవల ఒక కేసులో చెప్పిన నేపథ్యంలో ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాజ్యసభ ఆరో బ్యాచ్ ఇంటర్న్‌ను (శిక్షణార్థులను) ఉద్దేశించి గురువారం ఆయన ప్రసంగించారు. "రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు. ప్రజాస్వామ్య శక్తులపై అణు క్షిపణిని సుప్రీంకోర్టు ప్రయోగించరాదు. ఇప్పుడు.. మిగతా 2లో



## గుడ్ ఫ్రైడే సందర్భంగా జగన్ సందేశం

**ప్రపంచ వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే జరుపుకుంటున్న క్రైస్తవులు**
**జీసస్ చేసిన త్యాగాన్ని గుడ్ ఫ్రైడే రోజున గుర్తు చేసుకుంటామన్న జగన్**
**జీసస్ మానవాళికి ఇచ్చిన సందేశం ప్రేమ, కరుణ, త్యాగమన్న జగన్**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 18)**

ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు గుడ్ ఫ్రైడే జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... మానవాళి కోసం జీసస్ చేసిన అంతిమ త్యాగాన్ని గుడ్ ఫ్రైడే రోజున మనం గుర్తు చేసుకుంటామని చెప్పారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం... ఇదే జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశమని అన్నారు. కరుణామయుడు ఏసు క్రీస్తును శిలువ వేసిన రోజును క్రైస్తవులు గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారనే విషయం అందరికీ తెలిసిందే.

## మొదటి పేజీ తరువాయి

# ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు.భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## వచ్చే మార్చి నాటికి నక్సలిజం అంతం

కశ్మీర్ కోసం ప్రత్యేక కోబ్రా దళం

జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టడం కోసం ప్రత్యేక కోబ్రా దళాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఆర్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ తెలిపారు. 17 ఏళ్ల కిందట నక్సల్స్ కార్యకలాపాల కట్టడికి ఏర్పాటు చేసిన కోబ్రా దళం విజయవంతమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

## ఆ దేశంలో తొలి ఏటీఎం..

ఏర్పాట్లు చేసుకుంది. ఈ దీవి రాజధాని ప్రాంతం ఇప్పటికే 40 శాతం సముద్రంలో కలిసిపోయింది. ఇదిలాగే కొనసాగితే ఈ దశాబ్దం చివరికి పూర్తిగా కనుమరుగు కావడమే కాకుండా, ప్రపంచంలో గ్లోబల్ వార్మింగ్‌కు బలయ్యే తొలి ద్వీపం ఇదే కానుందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. రాబోయే రోజుల్లో తువాలు కనుమరుగైనా.. మెటావర్స్ సాంకేతికత ద్వారా తమ దేశ ప్రకృతి అందాలు, ప్రజల జీవనశైలిని పర్యాటకులు చూసేలా ఏర్పాట్లు చేసుకుంది.

## రాష్ట్రపతిని సుప్రీంకోర్టు ఆదేశించజాలదు

శాసనాలు చేయగలిగే జడ్జీలు మనకు ఉన్నారు! కార్యనిర్వాహక విధులూ వారే నిర్వర్తించేస్తారు. సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు. వారికి మాత్రం ఎలాంటి జవాబు దారీతనం ఉండదు. ఎందుకంటే దేశ చట్టాలు వారికి వర్తించవు" అని మండిపడ్డారు.

**ఆ తీర్పు నన్నెంతో కలవరపెడుతోంది**

"రాజ్యాంగంలోని 142వ అధికరణం సుప్రీంకోర్టుకు ప్లీనరీ (సంపూర్ణ) అధికారాలిచ్చింది. తన ముందుకు వచ్చిన ఏ అంశంలోనైనా పూర్తి న్యాయం జరిగేలా అది ఆదేశాలు ఇవ్వవచ్చు. 247 అందుబాటులో ఉండే అణుక్షిపణిలాంటిది ఇది. ఇటీవల ఒక తీర్పులో రాష్ట్రపతికే ఆదేశాలు ఇచ్చారు. మనం ఎటు పోతున్నాం? దేశంలో అసలేం జరుగుతోంది? ఇలాంటి రోజు కోసం మనం ప్రజాస్వామ్యాన్ని ఎన్నడూ కోరుకోలేదు. రాష్ట్రపతి ఒక కాలవ్యవధిలోగా నిర్ణయాలు తీసుకోవాలట, లేదంటే అది చట్టమైపోతుందట. ఇది నాకెంతో కలవరం కలిగిస్తోంది. ఇలాంటిదొకటి నా జీవితంలో చూడాల్సిన రోజు వస్తుందని ఎన్నడూ అనుకోలేదు. రాష్ట్రపతి పదవి అత్యంత ఉన్నతమైనది. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని రాష్ట్రపతి ప్రమాణం చేస్తారు. కేంద్ర మంత్రులు, ఉపరాష్ట్రపతి, ఎంపీలు, జడ్జీలు సహా అంతా రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రమాణం చేస్తారు. అలాంటిది రాష్ట్రపతికి ఆదేశాలిచ్చే పరిస్థితి రావడమేమిటి? దానికి ప్రాతిపదిక ఏమిటి? 145(3) అధికరణం కింద రాజ్యాంగానికి భాష్యం చెప్పే హక్కు మాత్రమే మీకు (న్యాయవ్యవస్థకు) ఉంది. అధికారాల విభజన ప్రకారం చూసినా.. ప్రభుత్వాన్ని ఎన్నుకునేది ప్రజలు. పార్లమెంటుకు, ఎన్నికల్లో ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వం ఉంటుంది. పార్లమెంటులో ప్రశ్నలు వేయవచ్చు. కానీ కార్యనిర్వాహక పాలనను న్యాయవ్యవస్థకు ఇస్తే ప్రశ్నలు ఎలా వేస్తారు?ఎన్నికల్లో ఎవరిని జవాబుదారీని చేస్తారు? శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు ఒకదాని పరిధిలో ఒకటి చొరబడితే అది సవాల్‌గా మారుతుంది. అది మంచిది కాదు.

**కాలిన నోట్లకట్టలపై కేసు లేదేం?**

ఓ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో కాలిన నోట్లకట్టలు కనిపిస్తే కేసు లేదేం? ఇలాంటి పరిణామం ఓ సామాన్యుడి ఇంట్లో జరిగితే ఎలక్ట్రానిక్ రాకెట్ వేగంతో స్పందిస్తారు కదా.. ఇక్కడ ఎడ్లబండి అంతటి వేగమైనా లేదేం? శిక్షార్హమైన ప్రతి నేరాన్ని పోలీసులకు తెలపాలని చట్టం చెబుతోంది. అలా చేయకపోవడం ఒక నేరం. అయినా ఎఫ్ఐఆర్ లేకపోవడం ఆశ్చర్యకరం. రాజ్యాంగబద్ధ హోదాల్లో ఉండే నాతో సహా ఎవరిపైనైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. చట్టాన్ని అమలు చేయడానికి ఎవరి అనుమతి అవసరం లేదు. ఒకవేళ అవతలివారు జడ్జీలైతే ఎఫ్ఐఆర్‌ను నేరుగా నమోదు చేయకుండా న్యాయవ్యవస్థలో సంబంధిత వర్గాల ఆమోదం పొందాలి.

రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతికి, గవర్నర్లకు మాత్రమే విచారణ నుంచి మినహాయింపు ఉంది. 'చట్టానికి అతీతంగా ఉండే కేటగిరీ'కి విచారణ నుంచి రక్షణ ఉందా? న్యాయవ్యవస్థ స్వతంత్రత అంటే విచారణ, దర్యాప్తు నుంచి దుర్భేద్య రక్షణ కాదు కదా! విచారణలే లేకుండా చేస్తే ఒక వ్యవస్థకైనా, వ్యక్తికైనా భ్రష్టత ఖాయం. ముగ్గురు న్యాయమూర్తులతో జరుపుతున్న అంతర్గత విచారణ.. చట్టం ముందు ఎంతవరకు నిలుస్తుంది? దానికి చట్టబద్ధతే ఉండదు. ఆ కమిటీ ఏం చేయగలదు? మహా అయితే ఒక సిఫార్సు చేస్తుంది. అదైనా ఎవరికి, ఏమని చేస్తుంది? ఈ కేసు దేశ ప్రజలందరినీ కలవరపెడుతోంది. దర్యాప్తు జరపాల్సింది కార్యనిర్వాహక వ్యవస్థే గానీ న్యాయవ్యవస్థ కాదు. మనకున్న వ్యవస్థ ప్రకారం జడ్జీలపై చర్య తీసుకునే తుది అధికారం పార్లమెంటుదే. కప్‌బోర్డులో చెదలు పడితే ప్రక్షాళన చేయాలి. తలుపులు తెరిచి పంపించాలి. కప్‌బోర్డులు కుప్పకూలే పరిస్థితి వచ్చింది. ఆ పురుగుల్ని, వాటి అవశేషాల్ని ప్రజల్లో పెడితే ప్రక్షాళన జరుగుతుంది. ఘటన జరిగిన వారం వరకు దాని గురించే ఎవరికీ తెలియదు. దీనిపై మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. ఈ జాప్యం మౌలిక సందేహాలు లేవనెత్తదా? ప్రజలు అత్యంత గౌరవమిచ్చే వ్యవస్థే బోనులో నిలబడింది. నేర న్యాయవ్యవస్థ స్వచ్ఛత మన ప్రజాస్వామ్య గమనాన్ని నిర్వచిస్తుంది" అని ధన్‌ఖడ్ పేర్కొన్నారు.

## ఏపీలోని మహిళా ఉద్యోగులకు తీపి కబురు.. ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

డ్యూటీగా పరిగణిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఇదివరకు రెగ్యులర్ మహిళా ఉద్యోగులకు మాత్రమే మాతృత్వ సెలవులు ఉండేవి. తాజాగా సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రభుత్వ ఉద్యోగినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి

మానవతావాది అని కొనియాడారు. విద్య, వైద్య రంగాల్లో రతన్ టాటా ఎనలేని సేవలను అందించారని రఘురామ అన్నారు. దేశానికి, దేశ ప్రజలకు ఆయన అందించిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాలని చెప్పారు. రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని తాను నాలుగేళ్ల క్రితమే ప్రధాని మోదీకి లేఖ రాశానని తెలిపారు. ఆయనకు భారతరత్న ఇచ్చినా, ఇవ్వకపోయినా... ప్రతి భారతీయుడి గుండెలో ఆయన రత్నమేనని అన్నారు. ఏ రియలెస్టేట్ వెంచర్ లోనైనా దేవుళ్ల విగ్రహాలు పెడతారని... ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహాన్ని పెట్టారని అభినందించారు.

## భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు..

ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. "ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, నాట్యశాస్త్రాన్ని చేర్చడం మన గొప్ప సంస్కృతి, జ్ఞానానికి దక్కిన గుర్తింపు. భగవద్గీత, నాట్యశాస్త్రం శతాబ్దాలుగా నాగరికతను, చైతన్యాన్ని పెంపొందించాయి. వారి అంతర్దృష్టులు ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి" అని ప్రధాని మోదీ తన 'ఎక్స్' పోస్టులో రాసుకొచ్చారు.

# మానవుల కష్టాన్ని, పాపాన్ని వారి శిక్షను, క్రీస్తు స్వీకరించి శిలువను మోసారు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 18)



కపాటిపాలెం నందు ఈ సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ శిలువను మోసి క్రైస్తవ సోదరుల ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరుల ప్రార్థనలు ఫలించి,భక్తి భావాలతో వారి హృదయాలు నిండాలని పుణ్యమూర్తులు సూచించిన జాలి,కృప, దయ,ప్రేమ ప్రతి మానవులు కలిగి ఉండాలన్న అన్ని మతాల సారాంశం తెలుసుకొని సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోరుతున్నాం. తండాల వాసుల కష్టాలను తెలుసుకుని అడవి తల్లికి ఇచ్చిన మాట ప్రకారం కొండ మిట్టల్లో రోడ్లు వేసి పలకరించేందుకు వెళ్ళిన పవన్ కళ్యాణ్ చెప్పులు లేని కాళ్ళను చూసి వారందరికీ చెప్పులు బహుకరించి వారి మోము తో వెలుగు చూపి సాటి మానవుని కష్టాన్ని స్వీకరించిన వారి స్ఫూర్తి ముందుకు నడిపిస్తూ పేదల జీవితాలను మార్చేందుకు ప్రయత్నిస్తున్న విశ్వ నరుల స్ఫూర్తిని సాగిద్దాం లోక శాంతి కై కలసి



ప్రయాణిద్దాం. ఈ కార్యక్రమంలో క్రీస్తు ఆరాధకులు, క్రైస్తవ సోదరులతో పాటు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, 51వ డివిజన్ నాయకులు సనత్ కుమార్, గజరాజు శాంతికళ, మౌనిష్, జనసేన నాయకులు నరహరి, హేమచంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అంకాలమ్మ తిరునాళ్లకు హాజరైన దద్దాల, చింతలచెరువు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 18)



ఏరువారిపల్లి శ్రీ అంకాలమ్మ తిరునాళ్ల సందర్భంగా విచ్చేసిన ఇంచార్జి దద్దాల నారాయణ, మాజీ ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ కనిగిరి నియోజకవర్గం వైసీపీ నాయకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, ఎరువారిపల్లి సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మ రెడ్డి, మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వై.ఎం ప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు కస్తూరిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతి రెడ్డి, శిరపు గోవర్ధన్ రెడ్డి, నాయబ్ రసూల్, రాజశేఖర్ రెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, ఉడుముల లక్ష్మీనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, జగన్, ఉస్మాన్, మాబాషా, సిధారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, పిచ్చిరెడ్డి,అమర్నాథ్ రెడ్డి, అంజి, ఫణింద్ర, ఉడుముల రమేష్ రెడ్డి నియోజకవర్గం ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, నాయకులు,కార్యకర్తలు ఎరువారిపల్లి వైసీపీ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ ఏపీ ప్రభుత్వం పై ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

### ఉత్తర్వులు జారీ చేసిన కూటమి ప్రభుత్వం
### ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగాల అబ్రహం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఏప్రిల్ 18)

యర్రగొండపాలెం జరిగిన విలేకరుల సమావేశంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల అబ్రహం మాట్లాడుతూ ఈదుమూడి అనే గ్రామంలో పుట్టిన ఎమ్మార్పీస్ ఉద్యమం ఉమ్మడి రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణలో గత 31 ఏళ్ల నుంచి ఉద్యమ నాయకులు ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితమే మంగళవారం ముసాయిదా ఆర్డినెన్స్ కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది . అనంతరం గవర్నర్ కార్యాలయం నివేదించిన వెంటనే గవర్నర్ ఎస్సీ వర్గీకరణకు ఆర్డినెట్స్ 2025కి సంబంధించిన గెజిట్ జీవో 19 నోటిఫికేషన్ న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభ దేవి విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నియామకాలకు సంబంధించి బాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేయుటకు రానున్న డీఎస్సీ పోస్టులకు ఈ వర్గీకరణ వర్తిస్తుంది. గత ఏడాది ఆగస్టులో ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు పచ్చ జెండా ఊపింది. ఆ వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేయనున్నట్లు ప్రకటించి, వెంటనే దీనిపై విశ్రాంతి ఐఏఎస్ అధికారి రాజీవ్ మిత్రాను నేతృత్వంలో ఈ యొక్క కమిషన్ నియమించారు. ఈ కమిషను రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి పలు దళిత సంఘాలను ప్రజలను ప్రజా ప్రతినిధులు ద్వారా స్వీకరించి ఐదు నెలలపాటు క్షుణ్ణంగా అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి 360 పేజీల నివేదికను సమర్పించింది. ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం యధావిధిగా ఆమోదించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2000 సంవత్సరంలోనే ఎస్సీ వర్గీకరణ తెలుగుదేశం ప్రభుత్వమే అమలు చేశారు. అనంతరం కొందరు హైకోర్టుకు వెళ్లి నిలుపుదల చేసినందున తిరిగి సుప్రీంకోర్టు ఇటీవల ఎస్సీ వర్గీకరణ సమంజసమే అని తీర్పు వెలువరించిన నేపథ్యంలో 59 ఉపకులాల లబ్ధి షెడ్యూల్ కులాలన్నిటికీ విద్య ఉద్యోగాలలో సమాన న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భావించి మొత్తం పదిహేను శాతం రిజర్వేషన్ను మూడు భాగాలుగా ఏక కమిషన్ బోధించింది . గ్రూప్1 కింద 12 కులాలు గ్రూప్ 2 కింద మాదిగలతో సహా 18 కులాలను గ్రూప్ 3 కింద మాల ల తో పాటు 29 కులాలను చర్చి 59 ఉపకులాలకు లబ్ధి చేకూర్చింది. ఈ ప్రక్రియ 2011 జనాభా లెక్కలతో ప్రాతిపదికగా తీసుకున్నారు. అనంతరం 2025 జనాభా లెక్కల తర్వాత ఎస్సీ వర్గీకరణ జిల్లాను యూనిట్ గా అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుంది . ఈ వర్గీకరణ వలన రాష్ట్రంలో ఉన్న ఎస్సీ అన్ని ఒక్కలాలకు సమన్యాయం జరుగుతుందని ఎస్సీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఎంత కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియపరుస్తున్నారు .మందకృష్ణ మాదిగ మాదిగ సహోదరులు ఎంతో రుణపడి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జడ్డ రవి, పెద్దారవీడు మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు జెడిచిన్ని, డప్పు కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య, ఎస్సీ నాయకులు బలుసుపాటి దానం, లింగాల చిన్న కాశయ్య ,లింగాల వినోద్, ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత నాయకులు పాల్గొని మాట్లాడి హర్షం వ్యక్తం చేశారు.

# భగీరథ కెమికల్స్, ఇండస్ట్రీస్‌లో అగ్నిమాపక వారోత్సవాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)

అగ్నిమాపక వారోత్సవాలు- 2025 కార్యక్రమంలో భాగంగా తేదీ ఈ నెల 18వ తేదీన యర్రజర్ల రోడ్డు, చెరువుకొమ్ముపాలెం గ్రామం, ఒంగోలు మండలంలోని భగీరథ కెమికల్స్, ఇండస్ట్రీస్ నందు పనిచేయు గురించి సిబ్బందికి క్లాసిఫికేషన్ ఆఫ్ ఫైర్స్ అండ్ కెమికల్ ఫైర్స్ తెలిపారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదములు జరిగినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, బాయిలర్స్ వద్ద జరిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించి, పరిశ్రమలలో అగ్ని ప్రమాదములు జరిగినప్పుడు, పొగ పీల్చుకొని స్పృహతప్పి పడిపోయిన కార్మికులను ఏవిధంగా రక్షించాలి వారికి ముందుగా ఫస్ట్ ఎయిడ్ ఏ విధంగా చేయాలి అను కార్యక్రమముపై సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి డెమో ద్వారా వారికీ అవగాహన కల్పించారు. భగీరథ కెమికల్స్ , ఇండస్ట్రీస్ నందు ఉన్న ఫైర్ ఎక్విప్‌మెంట్ పనిచేయు విధానములు డెమో ద్వారా వారికీ చూపించారు. గృహాలలో జరిగే అగ్ని ప్రమాదములు వంటగ్యాస్ ఫైర్స్, ఆయిల్ ఫైర్స్, ఎలక్ట్రికల్ ఫైర్స్ వంటివి జరిగినప్పుడు ప్రాథమిక దశలోనే ఫైర్ ఎక్స్టింగ్విషర్‌ను ఉపయోగించి ప్రమాదాన్ని ఏ విధముగా నివారించావచ్చునో డెమో ద్వారా వారికి అవగాహన కల్పించారు. ఒంగోలు అగ్నిమాపక కేంద్రంలో రెస్క్యూ టెండర్ యొక్క ఉపయోగములు, దాని యందు ఉన్న పరికరములు పనిచేయు విధానాలు డెమో ద్వారా వారికి చూపించారు. అనంతరం వారోత్సవాలలో భాగంగా సిబ్బందికి కరపత్రములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి కె శ్రీకాంత్‌రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, ఇండస్ట్రీస్ ఎండీ ఎం చంద్రశేఖర్, జీఎంఎల్ వెంకటరామయ్య, కె హరిబాబు, సిబ్బంది తెలిపారు. భగీరథ కెమికల్స్ సీహెచ్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.





# గంధం ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 18)

ఫిబ్రవరి 7వ తేదీ అగ్రహారం సమీపంలో ఒంగోలు – కర్నూలు ప్రధాన రహదారిలో ప్రమాదంలో మృతి చెందిన కాటూరివారిపాలెం నివాసి గంధం ప్రసాద్ మృతి చెందడం స్థానికులకు తెలిసిన విషయమే. అయితే వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, ప్రసాద్ భార్య 'నాగ పావనిని" ఓదార్చి వారికి ధైర్యం చెప్పి, వారి ఇద్దరి పిల్లల పేరుపై పోస్ట్ ఆఫీస్‌లో రూ.10,000 నగదును ఫిక్సిడ్ డిపాజిట్ చేసి, మృతి చెందిన ప్రసాద్ కుటుంబ సభ్యులకు అందజేశారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ దామోదర్**

**స్టేషన్ పరిధిలో రోడ్డు యాక్సిడెంట్స్ తగ్గించటానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలి**

**ఎస్పీ దామోదర్**

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 18)**

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శుక్రవారం ఉదయం తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, స్టేషన్ లోని వివిధ గదులను పరిశీలించి, పరిసరాలు ఎల్లప్పుడూ ఆహ్లాదంగా ఉండే విధంగా చూడలని సూచించారు. అక్కడ సిబ్బందితో సమావేశం అయ్యి స్టేషన్ పరిధిలో నేర , శాంతి భద్రతల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి, వాటిని నియంత్రించటానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో ఆరాతీసి, నేరాల కట్టడికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు తెలియజేశారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అందరితో కలిసి కూర్చుని







4

# నెల్లూరు ఘటనల పై డీజీపీ సీరియస్ ఇద్దరు సీఐల పై వేటు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 18)**

వరుస నేరాలు, హత్యలతో నెల్లూరు అట్టుడుకుతుంది. ఈ మధ్య కాలంలో 15కిపైగా హత్యలు, అనేక హత్యాయత్నాల కేసులు నమోదు కావడంతో నెల్లూరులో పెద్ద చర్చనీయాంశమైంది. రాజకీయ వైట్ కాలర్ ఒత్తిళ్లతో ఏమీ చేయలేని స్థితిలో నెల్లూరు పోలీసులు ఉన్నారనే భావన నెలకొంది. వరుస హత్యల నేపథ్యంలో బుధవారం రాష్ట్ర డీజీపీ పోలీసుల తీరుపై సీరియస్ అయ్యారు. నవాబుపేట, వేదాయపాలెం సీఐలు అన్వర్ బాషా, శ్రీనివాసులురెడ్డి పై వేటు వేశారు. దీంతో రాత్రికి రాత్రే ఆ ఇద్దరు సీఐలు రిలీవ్ అయ్యారు.

# మడకశిరలో 33/11 కెవిఏ సబ్‌స్టేషన్ ప్రారంభం



4

# తన భర్త కుటుంబం నుంచి రక్షణ కల్పించండి

**అత్త కుటుంబం నుంచి ప్రాణహాని ఉంది**

**అదనపు ఆస్తి కావాలంటూ లేనిపోని ఆరోపణలు**

**పోలీసులను ఆశ్రయించిన ఫలితం లేకుండా పోయింది**

**ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగిన న్యాయం చేయాలి**

**మీడియా సమావేశంలో మండవ అపర్ణ**







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)**

తన భర్త, అత్త కుటుంబం నుంచి రక్షణ కల్పించాలని మండువవారిపాలెం గ్రామానికి చెందిన మండువ అపర్ణ కోరారు. ఒంగోలులోని మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అపర్ణ మాట్లాడుతూ మండువవారిపాలెం గ్రామానికి చెందిన మండవ రామకృష్ణ అనే వ్యక్తితో మూడేళ్ల క్రితం తన వివాహం జరిగిందన్నారు. తన భర్త మానసికంగా సరైన వ్యక్తి కాదని, తన భర్త పెదనాన్న మండవ రామ్మోహన్‌రావు మాటలు వింటూ తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.తన భర్త తరపు ఆస్తి కోసం తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ భార్య భర్తలకు కాకుండా గొడవలు సృష్టించి రెండు పర్యాయాలు తనపై దాడి చేశారని తెలిపారు. అయినా గాని తన భర్తతో సహజీవనం సాగించటానికి మొండిగా ప్రయత్నాలు చేస్తున్న తనపై తన తండ్రి, తల్లిపై దాడి చేసి గాయపరిచారని అన్నారు. జరిగిన ఘటనలపై తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్ కట్టినా కూడా వారిని ఇంతవరకు బైండ్ ఓవర్ చేయలేదని,ఎస్పీ గ్రీవెన్స్ లో కూడా ఫిర్యాదు ఇచ్చినా ఇంతవరకు తమకు న్యాయం జరగలేదని అన్నారు. అత్తవారి కుటుంబంనుండి ప్రాణహాని ఉన్నందున తనకు రక్షణ కల్పించాలని వారిని బైండోవర్ చేయాలని ఆమె కోరింది. మహిళా అభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ మండవ అపర్ణ కు న్యాయం చేసేంతవరకు తాము ముందుండి పోరాడుతామన్నారు. పోలీసులు కచ్చితంగా నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలు కు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కోశాధికారి బీరం అరుణ, నాలం నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**ఎస్పికెపి కళాశాలలో ప్రారంభమైన**

# ఆలిండియా ఒంగోలు జాతి వృషభ రాజుల ప్రదర్శన

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం పట్టణం, ఏప్రిల్ 18)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని ఎస్పికెపి కళాశాల మైదానంలో నిర్వహించుచున్న ఆలిండియా ఒంగోలు జాతి వృషభ రాజుల ప్రదర్శన పోటీలను శుక్రవారం ప్రారంభించారు. తొలిరోజు 6 పండ్ల విభాగంలో పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మూడు రోజులు పాటు ఈ పోటీలు కొనసాగుతాయని రైతులు అత్యంత ఇష్టంగా ఈ క్రీడలను తిలకిస్తారని వారి కోసమే ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కాపురం పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇన్చార్జ్ కందుల రామిరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్



4



# శివారు కాలనీల అభివృద్ధికి కృషి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 18)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్, డి.యస్.ఆర్ లేఔట్ పార్థసారథి నగర్‌లో శుక్రవారం ఉదయం పర్యటించారు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలలకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహాయ ,సహకారాలతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇప్పటికే 191 కోట్ల రూపాయల వ్యయంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు సాగుతున్నాయి. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. శివారు ప్రాంతాల అభివృద్ధికై ఇప్పటికే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ప్రత్యేక దృష్టి సారించారు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. 17వ డివిజన్ డి.యస్.ఆర్ లేఔట్, పార్థసారథి నగర్‌లో రోడ్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు.

# డిఎల్‌పిఓను మర్యాదపూర్వకంగా కలిసిన పంచాయతీ కార్యదర్శులు





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 18)**

మార్కాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయపు పరిపాలనాధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి వై భాగ్యవతిని శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, పిఆర్ మినిస్ట్రీరియల్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ వై భాగ్యవతి ఆమె భర్త యర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబులను శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పి ఆర్ మినిస్ట్రీయల్ సంఘం నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను కలిసిన ఎన్జీవో నేతలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 18)**

ఇటీవల మార్కాపురం తహసీల్దార్ కె చిరంజీవి కుటుంబంతో ఒంగోలు వెళుతున్న సందర్భంలో కాటూరి వారి పాలెం అగ్రహారం దగ్గరలో జరిగిన రోడ్డు ప్రమాదం విషయం తెలిసిందే. మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, గ్రామ దేవత పోలేరమ్మ తల్లి దయతో క్షేమంగా వారు వారి కుటుంబం చిన్న గాయం కూడా లేకుండా ప్రమాదం నుండి బయటపడి తిరిగి శుక్రవారం విధులలో చేరారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ను వారి కార్యాలయంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సభ్యులు కలసి ఆ భగవంతుని ఆశీస్సులు మీకు సదా ఉండాలని కోరుతూ వారిని పరామర్శించారు. అధ్యక్షుడు డాక్టర్ బివి శ్రీనివాస్‌శాస్త్రి, కార్యదర్శి వడ్లమాను శ్రీనివాస్, కోశాధికారి రవికిరణ్, ఉపాధ్యక్షురాలు విజయ కుమారి, మహిళా విభాగం నేతలు కలిశారు.

# శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి



తేనీరు సేవిస్తూ సిబ్బంది విధినిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విచారణలో ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి తెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మహిళలు, చిన్నారుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియచేశారు. స్టేషన్ పరిధిలో గ్రామాలలో పోలీస్ అధికారులు తరచూ పర్యటిస్తూ అక్కడి సమస్యలను పరిష్కరించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, దొంగతనాలు, గొడవలు నివారణ కొరకు పాత నేరస్తుల, చెడు నడత వారి యొక్క కదలికలపై నిఘా ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్, ఫ్రెండ్లీ పోలిసింగ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇతర శాఖల సమన్వయముతో ప్రత్యేక రోడ్డు భద్రత చర్యలను తీసుకోవాలని, రహదారులపై గతంలో ఎక్కువగా ప్రమాదాలు సంభవించిన ప్రాంతాలను బ్లాక్ స్పాట్లగా గుర్తించి, డేంజర్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరగకుండా వాహనాలకు రేడియం స్టిక్కర్స్ అతికించుకునే విధంగా వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై గ్రామాలలో కూడా అవగాహన కల్పించాలని మరియు అధికారులకు పలు సూచనలు చేశారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల దృష్ట్యా మార్కాపురం చెందిన ఎన్ ఎస్ కాలేజీ వ్యవస్థాపికుడు నాదెండ్ల చంద్రమౌళి అందజేసిన డ్రోన్ కెమెరాను జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు, నేరాల నియంత్రణకు శాంతిభద్రత దృష్ట్యా ఉపయోగించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మార్కాపురంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి యు. నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, వైపాలెం సిఐ ప్రభాకర్, ఎస్సై అనిల్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

# ఎస్‌పికెపి కళాశాలలో ప్రారంభమైన ఆలిండియా ఒంగోలు జాతి వృషభ రాజుల ప్రదర్శన



మాలపాటి వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, పట్టణ కన్వీనర్ డాక్టర్ మౌలాలి, కౌన్సలర్ నాలి కొండయ్య, జిల్లా ప్రధాకార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారయణ, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మడకశిరలో 33/11 కెవిఏ సబ్‌స్టేషన్ ప్రారంభం

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 18)**

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని మడకశిర మండలం వైబి హళ్లి గ్రామంలో నిర్మించిన 33/11 కె.వి.ఏ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, ఎస్. సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారధి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరులు ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఈ సబ్‌స్టేషన్ ప్రారంభంతో మడకశిర నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు



# కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాన్ని వెనక్కు తీసుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 18)**

లౌకిక, రాజ్యాంగ, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా తెచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025కు వ్యతిరేకంగా శుక్రవారం ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు మార్కాపురం వక్ఫ్ పరిరక్షణ సమితి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జామియా మసీదు నుంచి గోడ గడియారం,దోర్నాల బస్టాండ్,కంభం సెంటర్ మీదుగా ఆర్డిఓ ఆఫీసు వరకు భారీ శాంతి ర్యాలీకి మార్కాపురం డివిజన్ నలుమూలల నుంచి విచ్చేసిన కుల మతాలకు,పార్టీలకు అతీతంగా లౌకిక వాదులు, ప్రజా సంఘాలు సీపీఎం, సీపీఐ, ప్రజాస్వామ్య వాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు, క్రిష్టియన్ సోదరులు, ముస్లింలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. లౌకిక,ప్రజాస్వామ్య, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్‌డీఏ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన చట్టాన్ని సంఖ్యాబలంతో ఆమోదించడం సిగ్గుచేటని, నిన్న సుప్రీం కోర్టు తాత్కాలిక తీర్పుతో ఈ చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకమని రుజువైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నల్ల చట్టాన్ని వెనక్కు తీసుకోవాలని, ఇకనైనా రాష్ట్రంలోని బీజేపీ మిత్రపక్షాలు కూడా రాజ్యాంగ వ్యతిరేక వైఖరి విడనాడి ఈ నల్లచట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీ తీర్మానం చేయాలని డిమాండ్ చేశాలరు. సుప్రీం కోర్టు ఇచ్చిన తాత్కాలిక తీర్పు న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచిందని, తుదితీర్పు ద్వారా ముస్లింలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు జేఏసీ నాయకులు వక్ఫ్ రక్షణ, రాజ్యాంగ రక్షణకై ఎలాంటి త్యాగానికైనా సిద్ధం అని స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ చట్టం వెనక్కి తీసుకునే వరకు నిరసనలు కొనసాగిస్తామని మార్కాపురం వక్ఫ్ పరిరక్షణ సమితి జేఏసీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ముఫ్తీ అబ్దుల్ రహమాన్, కో కన్వీనర్ లు కరిముల్లా, యమ్ పిజి జిల్లా నాయకులు రసూల్, హాఫీజ్ అయూబ్ ఖాన్, ఐవైయమ్ రాష్ట్ర నాయకుడు ఇస్మాయిల్, ముతవల్లీల అధ్యక్షులు సఫ్దార్‌అలీ బేగ్, సిపిఐ నాయకులు అందె నాసారయ్య, సిపిఎం నాయకులు సోమయ్య, రఫీ, ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత గుంట్ల బాబు, మసీదుల ముతవల్లీలు, ఇమామ్‌లు, తదితరులు పాల్గొన్నారు.





# కావలిలో వరుస దొంగతనాలు టీచర్లే బాధితులు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 18)**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో గత కొన్ని రోజుల నుంచి దొంగలు హల్ చల్ చేస్తున్నారు. దీంతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పట్టణంలోని పడమటి వీధిలో సూరే ప్రభాకర్ రెడ్డి విధులు నిర్వహించేందుకు బ్యాంకుకు వెళ్లగా ఆయన ఇంటిలో 50 సవర్ల బంగారం, 45 వేల రూపాయలు డబ్బు దొంగలు దోచేశారు. అదే ఏరియాలో ప్రతాప్, ఇందిరా అనే టీచర్లు విధులు నిర్వహించేందుకు స్కూలుకు పోగా 750 గ్రాములు వెండి మాయం చేశారు. ఇందిరా నగర్లో టీచర్ 10 వేలు, ఉత్తర జనతా పేట లోని లక్ష్మీ ప్రసన్న ఇంట్లో తొమ్మిది సవర్ల బంగారం దొంగలు దోచుకొని పోయారు. వీరంతా కడప జిల్లాలో పోలీసులకు దొరికినట్లు సమాచారం. పోయిన సొమ్మును రికవరీ చేసినట్లు బాధితులకు సమాచారం.



# పీఎం ఇంటర్న్‌షిప్‌కు నమోదు చేసుకోండి

## జిల్లా యువతకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 18)**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం(పీఎంఐఎస్)ను జిల్లా యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ సూచన మేరకు, ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. యువతలో నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే గడువు ముగియగా మరోసారి గడువు పెంచారని, ఈ నెల 22 వరకు అవకాశం ఉందన్నారు. ఈ పథకానికి 21 -24 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువత అర్హులని, దరఖాస్తుదారులు కనీసం పదో తరగతి లేదా దానికి సమానమైన విద్యార్హత ఉండాలన్నారు. ఈ పథకం ద్వారా ఎంపికైన అభ్యర్థులకు దేశంలోని అత్యుత్తమ 500 కంపెనీలలో 12 నెలల పాటు ఇంటర్న్‌షిప్ చేసే అద్భుత అవకాశం లభిస్తుందని చెప్పారు. ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ పీఎంఇంటర్న్‌షిప్.ఎంసీ.జీవోవి.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇంటర్న్‌షిప్ సమయంలో, యువతకు ప్రతి నెలా రూ. 5,000 స్టైపెండ్‌గా అందజేస్తారని, అంతేగాక పథకం ప్రారంభంలో వారిని ప్రోత్సహించడానికి ఒకేసారి రూ. 6,000 ప్రత్యేక ప్రోత్సాహక నిధిని కూడా అందిస్తారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1126 మంది నమోదు చేసుకున్నారని, మిగతావారు కూడా త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ విషయంలో మరింత సమాచారం కొరకు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని సంప్రదించాలని సూచించారు. జిల్లా యువత ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిరుద్యోగ యువతి యువకులను కోరారు. ఈ పథక ద్వారా మంచి స్కిల్ డెవలప్మెంట్ చేసుకొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# నాణ్యత ప్రమాణాలు పెంచి ఉత్తమ బోధన చేస్తాం



### ఇక నుంచి జార్జి కళాశాలకు స్వయంప్రతిపత్తి
### పశ్చిమ ప్రాంతంలో అటానమస్ పొందిన మొదటి కళాశాల
### మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వెల్లడి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 18)**

నాణ్యత ప్రమాణాలు ఇంకా మెరుగుపరచి ఉత్తమ బోధన ద్వారా మా విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని జార్జి కళాశాల సాంకేతిక సలహాదారు మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్కాపురంలోని డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) స్వయం ప్రతిపత్తిని కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పశ్చిమ ప్రకాశంలో ఏర్పడిన మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాలగా జార్జి కళాశాలకు గుర్తింపు ఉంటే ఇప్పుడు అటానమస్ పొందిన మొదటి కళాశాల కూడా మాదే కావటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర విద్య శాఖ పరిధిలోని యుజిసి జార్జి కళాశాలకు 10 సంవత్సరాల (2025-26 నుంచి 2034-35 వరకు)అటానమస్ స్టేటస్ స్వయం ప్రతిపత్తిని ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇప్పటికే కళాశాలకు జేఎన్టీయూ కాకినాడ శాశ్వత అనుబంధం పర్మినెంట్ అఫీలియేషన్ మరియు ఉన్నత ప్రమాణాలకు పర్యవేక్షించే కేంద్ర ప్రభుత్వ సంస్థ నాక్ , ఏ గ్రేడును ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు అటానమస్ (స్వయం ప్రతిపత్తి) కల్పించడం ద్వారా కళాశాల సిలబస్ తయారు చేసుకోవడం, నూతన కోర్సులను పెట్టుకోవడానికి ,విద్య సంవత్సరపు క్యాలెండర్ ను స్వతంత్రంగా చేసుకోవటానికి మరియు పరీక్షలు నిర్వహణ, మూల్యాంకనము ,రిజల్ట్స్ డిక్లేర్ చేయడానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని తద్వారా విద్యార్థులకు నైపుణ్యత ఉద్యోగ అవకాశాలు పెంచడానికి నూతన వరవడికి శ్రీకారం చుట్టడానికి సహకారం అవుతుందన్నారు. కళాశాల 28 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో మాతో మాకు తోడుగా ఉండి అన్ని విషయాల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తూ ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు మరియు పత్రికా మిత్రులకు శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఈ అటానమస్ స్టేటస్ ద్వారా మా మీద గురుతర బాధ్యత ఏర్పడిందని, యుజిసి మా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశలో ముందుకు వెళ్లడానికి పునరంగి తమవుతున్నామని, ఇప్పటినుంచి ఈ యొక్క నూతన బాధ్యతలలో మీ అందరి సహాయ సహకారాలతో కళాశాల ముందుకు వెళ్లడానికి మీయొక్క చల్లని దీవెనలు కళాశాల అభివృద్ధికి తద్వారా చదువుకుంటున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య ఐక్యూఏసీ కోఆర్డనేటర్ డాక్టర్ సయ్యద్ ఖాశీం, వివిధ విభాగాధిపతులు డాక్టర్ సాధు నాయక్, ఆది సత్యనారాయణ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ కే డానియల్ అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఈకేవైసీ కష్టాలు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 18)**

జిల్లాలోని రేషన్ కార్డుదారులకు మరోసారి ఈ కేవైసీ కష్టాలు వచ్చాయి. గతంలో ఈ కేవైసీని వైసిపి ప్రభుత్వం చేపట్టింది. సరిగా వేలిముద్ర పడటం వారిని ప్రస్తుతం పెండింగ్లో చూపిస్తున్నాయి. కొత్త రేషన్ కార్డులు జారీలోనూ ఈ కేవైసీతో తలనొప్పి ఏర్పడడంతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం తిరిగి మరల ఈ కేవైసీ చేయించాలని నిర్ణయించింది. దీంతో పిల్లలు, పెద్దలకు ఈ కేవైసీ పూర్తి చేయించాలని అధికారులు ఆదేశించారు. ఇప్పటికే ఉమ్మడి నెల్లూరు జిల్లాలో చాలామందికి రేషన్ కార్డు వినియోగదారులకు ఈ కేవైసీ పెండింగ్ ఉన్నట్లు సివిల్ సప్లై అధికారులు తెలుపుతున్నారు. ఈ కేవైసీ పూర్తి అయితేనే కొత్త కార్డులకు మోక్షం కలిగేటట్లు ఉంది. అందులో భాగంగా జిల్లాలో ఉన్న తెల్ల కార్డు వినియోగదారు అందరూ ఆయా చౌక ధరల దుకాణాల ద్వారా, సచివాలయాల ద్వారా, ప్రభుత్వం సూచించిన మరే ప్రత్యయాల ద్వారా ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని లేని పక్షంలో కార్డులు రద్దు అవుతాయని అధికారులు బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు.

## జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్లబల ప్రదర్శనలు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 18)**

మండలంలోని శ్రీ మదమంచిపాటి వీరాంజనేయ స్వామివారి తిరుణాల సందర్భంగా తొలిరోజు శుక్రవారం వేలాదిమంది ప్రజల సమక్షంలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనలను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ పోటీల నందు రెండు పళ్ళ ఎద్దులు ప్రారంభించారు. 650 కేజీల బండను రెండు పళ్ళ 23 జతలు ఎద్దు పోటీలో పాల్గొన్నాయి. గెలుపొందని వారికి మొదటి బహుమతి 28 వేల రూపాయలు రామినేని. చంద్రయ్య, జ్ఞాపకార్థం ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, పెదకంచెర్ల అందజేశారు. రెండో బహుమతి 25వేల రూపాయలు చప్పిడి వెంకటేశ్వర్లు, లింగారావు, జ్ఞాపకార్థం వీరాంజనేయులు, జంగా లపల్లి వారు అందజేశారు మూడవ బహుమతి 21 వేల రూపాయలు కూచిపూడి. చిన్న వెంకయ్య ,మంగమ్మ, జ్ఞాపకార్థం చిన్న వెంకటేశ్వర్లు, సర్పంచి జంగాలపల్లి వారు అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు మక్కెన వెంకట్రావు, ప్రెసిడెంట్ అనుమాలు సుబ్బారెడ్డి, మాదాల చిరంజీవి, కుంటా. కోటిరెడ్డి జగ్గరెడ్డి, అక్కిరెడ్డి, అబ్బిరెడ్డి, కూచిపూడి చిన్న వెంకటేశ్వర్లు, సెక్రెటరీ చాగంటి యోగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ పావులూరి సుబ్బారావు మాదినేని సుబ్బారావు ,నాగెండ్ల వెంకట రామయ్య ,గరిమిడి. నారాయణ, మక్కిన సుబ్బారావు, నంబూరి కృష్ణారెడ్డి కూచిపూడి సుబ్బారావు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ అనుక్





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 18)**

మండల కేంద్రమైన పొన్నలూరులో శుక్రవారం ఎస్సై అనుక్ వాహనాలను తనిఖీ చేశారు. ఆయన వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపినట్లైతే కఠిన చర్య తప్పవన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ఇద్దరు కంటే ఎక్కువ వెళ్లరాదని, అలాగే ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా, ట్రాక్టర్ టక్కు డోర్లు క్లోజ్ చేసి పొగాకు గాని ఏదైనా వస్తువులు తీసుకెళ్లేటప్పుడు డోర్ క్లోజ్ చేసే తీసుకొని వెళ్ళాలని, కట్టెల లోడుతో వచ్చే టాక్టర్లు రాత్రి సమయంలో ఎదుటి వాహనాలకు తప్పనిసరిగా డిప్పు కొట్టి వెనకవైపు లైట్ అమర్చుకోవాలని ఆయన డ్రైవర్లకు తెలిపారు. రైతు కూలీలతో మాట్లాడుతూ ఆటోలో కానీ ట్రాక్టర్ ఎక్కేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆటోలో వెళ్లేటప్పుడు ఎక్కువ మంది కూర్చోకుండా సరిపడా ఖాళీ ఉంటే కూర్చోవాలని మనకోసం మన కుటుంబం కోసం తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ట్రాక్టర్ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలను కాపాడిన మీనాక్షి హాస్పిటల్ డాక్టర్ బాదం రక్షిత రెడ్డి






**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 18)**

దర్శి పట్టణంలోని మీనాక్షి హాస్పిటల్ ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడింది. హార్ట్ స్ట్రోక్‌తో హాస్పిటల్‌కు వచ్చిన బి. కోటిరెడ్డి అనే వ్యక్తికి అత్యవసర చికిత్స చేసి ఆ వ్యక్తి ప్రాణాలను నిలబెట్టింది. కోటిరెడ్డి అనే వ్యక్తి గుండె నొప్పితో హాస్పిటల్‌కి వచ్చారని, సంబంధిత టెస్టులు చేసినప్పుడు ఆ వ్యక్తికి హార్ట్ స్ట్రోక్ వచ్చినట్లు గుర్తించి అత్యవసర చికిత్స చేసినట్లు మీనాక్షి హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ బాదం రక్షిత రెడ్డి తెలిపారు. చికిత్స అనంతరం పేషంట్ ఆరోగ్యం నిలకడగా ఉందని, మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు పంపించినట్లు తెలిపారు. దర్శి ప్రాంతంలో హార్ట్ స్ట్రోక్ వచ్చిన వ్యక్తి ప్రాణాలను కాపాడిన మొట్టమొదటి హాస్పిటల్‌గా మీనాక్షి హాస్పిటల్ నిలిచిందని డాక్టర్బాదం రక్షిత రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో వైద్యం అందించి తమ కుటుంబ పెద్ద ప్రాణాలను కాపాడారని మీనాక్షి హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రక్షిత రెడ్డికి పేషెంటు తరఫు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఒంగోలు జువేట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)**

గుడ్ ఫ్రైడే సందర్భంగా ఒంగోలు జువేట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ జాన్ ప్రభాకర్, జాన్ కెన్నడి దైవ సువార్త ప్రకటించారు. పెద్దఎత్తున సంఘస్థులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సంఘ కమిటీ సభ్యులు సెక్రెటరీ వై. రాజశేఖర్, ఛైర్మెన్ కే. పద్మాజోషి, ట్రెజరర్ జి. జగజ్జీవన్ రావు, పాస్టర్ వి. సాల్మాన్ రాజు సభ్యులు పాల్గొన్నారు. ఏసుక్రీస్తు మన పాపాలను తొలగించేందుకు తనను తాను శిక్షించుకున్నాడని పాస్టర్ డి జాన్ అగస్టీన్ అన్నారు. గుడ్ ఫ్రైడే అని పురస్కరించుకుని జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా క్వయర్ బృందం క్రీస్తుగీతాలు ఆలపించారు. సీనియర్ పాస్టర్ బైబిల్ టీచర్ ప్రెసిడెంట్ పాస్టర్ డిజాన్ఆగస్టీన్ దైవ సందేశం అందజేస్తూ, పాపుల రక్షణ కోసం తనను తాను శిక్షించుకున్న ఏకైక దేవుడు యేసు ప్రభువని అన్నారు. శాంతి సందేశం సౌభ్రాతృత్వాన్ని ఏసుప్రభు ప్రబోధించారని వాటిని క్రీస్తు వారసులుగా అనుచరులుగా తప్పక పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పాస్టర్ డి ఆశేర్పాల్, చర్చి సెక్రటరీ డి జాన్ ఆశీర్వాదం, ట్రెజరర్ కె సత్యకుమారి, స్టాండింగ్ కమిటీ సభ్యులు టి సుమతి, టీ పవిత్రన్, ఎన్ ప్రమోద్, కే శ్రీలత, జె జాన్సన్, టి చిరంజీవి, ఎస్ ఎజ్రా, వినయ్ కుమార్, పి ప్రసాద్, బి రేచల్ తదితరులు పాల్గొన్నారు. క్రైస్తవ సోదరుడు పెద్ద ఎత్తున ప్రార్థనల్లో పాల్గొన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా కర్నూల్ రోడ్‌లోని సెయింట్ జేవియర్స్ చర్చిలో సిలువను మోస్తూ క్రీస్తు పాటలు పాడుతూ నగరంలో తిరిగారు.










## కాకాణి ఆచూకీ చెపితే భారీ బహుమతి
### మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 18)**

మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆచూకీ తెలిపిన వారికి కరోనా హౌస్ బహుమతిగా ఇస్తానని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఆయన వెంకటాచలం మండలంలో పర్యటించారు. పోలీసులు బట్టలు ఊడదీస్తామన్న కాకాని, పిరికిపందమాదిరిగా పారిపోయాడని సోమిరెడ్డి ఘాటైన వాక్యాలు చేశారు. బూతులు మాట్లాడే వారిని వెనకేసుకొని రావడంతో గత ఎన్నికల్లో 11 సీట్లకే జగన్ పరిమితమయ్యారని ఆయన వ్యాఖ్యానించారు. కాకాని ఆచూకీ తెలిపితే తెలిపిన వారి పేరు బయట పెట్టమని, వారికి బహుమతి రూపంగా సహాయం చేస్తామని తెలిపారు.

## పట్టణ నిరాశ్రయుల వసతి గృహ సందర్శన







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని మెప్మా ఆధ్వర్యంలో సొసైటీ ద్వారా రిమ్స్ హాస్పిటల్ ఆవరణలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ నందు నిర్వహించబడుచున్నది. సదరు పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని శుక్రవారం మెప్మా ప్రాజెక్టు డైరక్టర్ శ్రీహరి సందర్శించారు. జిల్లా కలెక్టర్ గత నెలలో సంచార యాచకులను సర్వే చేసి సదరు రిపోర్టు ఆధారంగా యాచకులను పట్టణ వసతి గృహంను సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించియున్నారు. కావున ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని సందర్శించి అక్కడ విధులు నిర్వహించుచున్న సిబ్బందికి, నిరాశ్రయులకు తగు వసతి సదుపాయాలు, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వారు డిహైడ్రేషన్ చెందకుండా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ, మంచినీరు అందించాలని ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎంయు డి సంతోష్ కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వాయుల జాలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన పొడపాటి సుధాకర్



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 18)**

ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ అలాగాయపాలెం పట్టపాలెం గ్రామంలో వాయిల జాలమ్మ కుటుంబాన్ని పొడపాటి సుధాకర్ పరామర్శించారు.

## డీఈవో కిరణ్ కుమార్‌కు శ్రీకృష్ణదేవరాయ సత్కారం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)**

తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్‌ను శుక్రవారం నాడు ఆయన కార్యాలయంలో కలిసి శాలువా, జ్ఞాపికతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోట కిరణ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా కవులను కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి పురస్కారాలను అందిస్తూ ఉగాది కవితా మహోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, సాహితీవేత్తలు ఆళ్ల వెంకటేశ్వర్లు, తన్నీరు బాలాజీ, అనుముల మహేంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జన సందోహం నడుమ జన్మదిన సంబరాలు

### మాచర్ల బ్రహ్మన్నకు బ్రహ్మరథం

### జై.. జేబీఆర్.. జై జై బ్రహ్మన్న అంటూ దద్దరిల్లిన ధ్వనులు

### భారీ గజమాలతో స్వాగత నీరాజనాలు

### బారులు తీరిన అభిమానం



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 18)**

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మాచర్ల పట్టణంలో భారీ జన సంద్రోహం నడుమ అంబరాన్ని తాకాయి. తొలుత శ్రీశైలం రోడ్డులోని శ్రీ పెద్దాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జూలకంటి. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. కిక్కిరిసినపోయిన రోడ్లు, డీజే మోతలు,అభిమానుల నృత్యాలు, భారీ గజమాలలు నడుమ ర్యాలీ ఆలయం వద్ద నుంచి పట్టణ పురవీధులను కలుపుతూ బోటుమీద వివిఎన్ గార్డెన్ వరకు ఈ భారీ ర్యాలీ సాగింది.

**కనీవినీ ఎరుగని రీతిలో భారీ ఏర్పాట్లు**

2024 సాధారణ ఎన్నికల్లో జూలకంటి ఘన విజయం సాధించిన తరువాత ఎమ్మెల్యే హోదాలో జరిగిన జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు పండుగులా జరుపుకున్నారు. గత 10 రోజులుగా నియోజకవర్గం పరిధిలో అనేక సేవ కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం పొద్దుపోయిన తరువాత భారీ కేకులను కట్ చేసి.బాణాసంచ కాల్చి ఎమ్మెల్యే జూలకంటికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శుక్రవారం ఉదయం నుంచే కూటమి పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో భారీ ర్యాలీలో పాల్గొని బ్రహ్మారెడ్డికి బ్రహ్మరథం పట్టారు. జై జేబీఆర్ అంటూ కేరింతలు కొడుతూ..అభిమానాన్ని చాటుకున్నారు. పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్‌లో నిమ్మకాలు, వివిధ రకాల పూలతో చేసిన భారీ గజమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అలానే వడ్డె ఓబన్న విగ్రహం వద్ద గుమ్మడికామల, మాచర్ల పార్క్ సెంటర్ వద్ద వివిధ రకాల పూలతో, బస్టాండ్ సెంటర్ వద్ద చెరుకు గడలతో, నెహ్రూనగర్ బోటుమీద బత్తాయి పండ్లతో ఏర్పాటు చేసిన భారీ గజమాలలు ఎమ్మెల్యే జూలకంటికి ఘన స్వాగతం పలికాయి.



**శుభాకాంక్షలు తెలిపేందకు బారులు**

అభిమాన నాయకుడు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గం నలుమూల నుంచి ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిఎన్ గార్డెన్ వద్దకు చేరుకుని బారులు తీరారు. వేదిక పైన భారీ కేకులు కట్ చేసి, బహుమతులు అందజేసి, ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో ఫోటో దిగేందుకు పోటీ పడ్డారు. అనంతరం వేదిక వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ విందు భోజనాలలో పాల్గొన్నారు. తనపై ఇంతటి ప్రేమానురాగాలు, ఆప్యాయతలు చూపుతూ ఎండను సైతం లెక్క చేయకుండా వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికీ ఎమ్మెల్యే జూలకంటి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలను నియోజకవర్గ స్థాయి టీడీపీ నాయకులు, శ్రేణులు పర్యవేక్షించారు.

## హెచ్.పీ గ్యాస్ గోడౌన్‌లో అగ్నిమాపక వారోత్సవాలు







**(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 18)**

అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా కొండపిలోని హెచ్.పీ గ్యాస్ గోడౌన్ నందు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ఏదైనా గ్యాస్ లీకై ప్రమాదం జరిగితే మంటల్ని ఎలా అదుపు చేయాలి ,పక్క సిలిండర్లకి మంటలు అంటుకోకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి అని కంపెనీ యాజమాన్యానికి సిబ్బందికి గూడెం వాచ్మెన్ లకి అవగాహన కల్పించారు . కొండేపి లోని హెచ్పి భారత్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ బంకు యజమానులకి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందువల్ల మోటార్ బైకులకు పెట్రోల్ కొట్టేటప్పుడు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలన్నారు. ఒకవేళ ఫైర్ అయితే ఎలా మంటలను అదుపు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఎస్సై సిహెచ్ వెంకట్రావు, ఫైర్ ఇబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం యూత్ సొసైటీ, ఐఎస్ఎం ఫౌండేషన్

### నూతన కార్యాలయం ప్రారంభించిన యర్రగొండపాలెం ముస్లిం మత పెద్దలు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఏప్రిల్ 18)**

యర్రగొండపాలెం మండల కేంద్రంలో మధ్యాహ్నం నమాజు అనంతరం 2 గంటలకు యర్రగొండపాలెం పట్టణం మాచర్ల రోడ్ బ్రహ్మంగారి గుడి ప్రక్కన ముస్లిం యూత్ సొసైటీ, ఐఎస్ఎం ఫౌండేషన్ నూతన కార్యాలయ ప్రారంభించారు ముస్లిం మత పెద్దలు. దువా అనంతరం మౌలానా హిదయతుల్లా మాట్లాడుతూ ముస్లిం యూత్ సొసైటీ అనే సేవా సంస్థ ముస్లిం సమాజానికే కాకుండా కుల,మతాలకతీతంగా అందరికీ సహాయం చేస్తున్నామన్నారు. సొసైటీ అల్లా యొక్క కృప వీరికి ఎల్లప్పుడూ ఉండాలని నేడు నూతనంగా ప్రారంభించిన ముస్లిం యూత్ సొసైటీ కార్యాలయం అభివృద్ధి ెందాలని ప్రజలకు మరింత సేవ చేయాలని సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్‌ని వారి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా చేయి చేయి కలుపుదాం, సమాజానికి సేవ చేద్దాం అనే నినాదంతో ప్రజలకు సేవ చేయటం కోసం మా సంస్థను స్థాపించామన్నారు. మా సొసైటీ ద్వారా మరింత సేవా ప్రజలకు చేయటం కోసం ఐఎంఎస్ ఫౌండేషన్ వారి సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లలకు చదువు కోసం, వైద్యం కోసం ఆర్థికంగా సహాయం అందించడంలో మా సంస్థ ద్వారా ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగల్ కరిముల్లా బేగ్, మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా అర్షవలీ, మౌలానా జుబేర్, మౌలానా హనీఫ్, ఆఫీస్ రఫీ, సయ్యద్ సాబీర్ భాష, సయ్యద్ జబీవుల్ల, షేక్ ఇలియాజ్, సయ్యద్ సాదిక్, షేక్ వలి, షేక్ ఆరిఫ్, షేక్ హనీఫ్, షేక్ చోటు, షేక్ షరీఫ్, సయ్యద్ ముక్తి యార్, షేక్ బాషా, తదితరులు పాల్గొన్నారు.





# ఏసుప్రభు శిలువ ధారణ కార్యక్రమం









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)**

గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని ఒంగోలు సెయింట్ థెరిస్సా చర్చి ఆధ్వర్యంలో వినూత్న రీతిలో ఏసుప్రభు శిలువ ధారణ కార్యక్రమం ఒంగోలు నగర పురవీధులలో జరిపారు. గతంలో ప్రధాన సంఘ కాపరి శిలువను స్వయంగా మోస్తూ పురవీధులలో ఊరేగుప్పుగా వచ్చేవారు. అయితే పోయిన ఏడాది సిలువ దారి అయిన యేసు ప్రభువు ప్రతిమను ప్రత్యేక వాహనంపై ఉంచి ఒంగోలు నగర వీధులలో క్రీస్తు గీతాలను ఆలపిస్తూ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. గత ఏడాది లాగే ఈఏడాది కూడా గుడ్ ఫ్రైడే అని పురస్కరించుకొని ప్రత్యేక వాహనంపై ఏసు సిలువ ప్రతిమను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ మూన్ సిగ్నూర్ డాక్టర్ ఆంథోనీ దాస్ స్ ప్యారిస్ ప్రీస్ట్ డిఎస్ పాల్ ప్రదర్శన అగ్ర భాగాన నడిచారు. సెయింట్ థెరిస్సా చర్చి కమిటీ సభ్యులు బైరం రమేష్, బొంతు ఆనందరావు, కోటమ్మ, తదితర సభ్యులు పాల్గొన్నారు


## శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 18)**

మండలం కరేడు పంచాయితీ వాక గ్రామంలో శ్రీ సీతారాముల స్వామి వారి దేవస్థానం నందు జరిగిన శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో శుక్రవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం చేసి ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి దంపతులు



**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, ఏప్రిల్ 18)**

రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వ్యక్తిగత సహాయకులు సాంబశివరావు కుమార్తె ప్రియాంక, అర్జున్ వివాహ మహోత్సవం కార్యక్రమానికి గురువారం రాత్రి విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో జరగగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## వాహన తనిఖీలు చేపట్టిన సీఐ మల్లికార్జున్ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు






**(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 18)**

కంభం పట్టణంలోని వై జంక్షన్ లో వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు కంభం సీఐ మల్లికార్జున్ నిర్వహించారు. కంభం పట్టణం మీదుగా ప్రయాణించే పలు వాహనాలను సీఐ మల్లికార్జున్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడిపే వారిని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన అనంతరం సీఐ మల్లిఖార్జున మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపటం నేరమని నేరం రుజువు అయిన వారిపై కేసులు నమోదు చేస్తామని, అలాగే వాహన దారులు తప్పకుండా హెల్మెట్ వాడాలని హెల్మెట్ వాడడం వలన ప్రమాద సమయంలో మీకు రక్షణ కలిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీపీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆహ్వానం



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఏప్రిల్ 18)**

ఈ నెల 21వ తేదీన త్రిపురాంతకం ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ ఆంజనేయరెడ్డి ప్రమాణస్వీకార మహోత్సవానికి శుక్రవారం మాజీ జెడ్పిటిసి ఆళ్ల ఆంజనేయరెడ్డి యర్రగొండపాలెం నియోజకవర్గంలో పెద్దారవీడు మండలం వైసిపి నాయకులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు శివ కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు తోకల అవులయ్య యాదవ్, సీనియర్ నాయకులు ఏరువ శేష సేనారెడ్డి, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ సంగం అధ్యక్షులు రామాంజనేయరెడ్డి, ఉపాధ్యక్షులు గుడ్డేపోగు రమేష్, సర్పంచ్ రామస్వామిరెడ్డి, మూల రమణారెడ్డి, ఆదాము, సీనియర్ నాయకులు కేశయ్య, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుకూరుకు మహర్దశ -మోడల్ విలేజ్‌గా ముత్తుకూరు




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 18)**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం లోని ముత్తుకూరు మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దనున్నారు. ఇందులో భాగంగా అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్, అదానీ ఫౌండేషన్ పీ4 విధానంలో అభివృద్ధిలో ముత్తుకూరు పంచాయతీ, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు భాగస్వాములు కానున్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య, కలెక్టర్ ఓ.ఆనంద్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో పోర్టు ప్రతినిధులు ప్రకటించారు. అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్, పీఆర్వో వేణుగోపాల్, కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ కేఎం రామ్, సీఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు అధికారులు, ప్రజాప్రతినిధులు. తొలుత రెన్యూబల్ ఎనర్జీ, శానిటేషన్, ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు అదానీ. స్టేడియం నిర్మాణంతో






పాటు శ్మశానం అభివృద్ధి బాధ్యతలను కూడా చేపట్టాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి కోరారు. నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్‌కు కృష్ణపట్నం హైస్కూలు విద్యార్థినులు విష్ణుప్రియ, కె.పూజిత, బి.మిశ్రిత, ముత్తుకూరు హైస్కూలు విద్యార్థిని ఏ పూజితలు ఎంపికయ్యారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అదానీ ప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ నాగ అనూష, డ్వామా పీడీ గంగాభవాని, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ నాగమణి, పోర్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

# సాధారణ స్థితికి ప్రభుత్వ వ్యవస్థలు
# ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 18)

మళ్లీ గాడిలో పడుతున్న అభివృద్ధి, సంక్షేమం అని మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం వెంకటాచలం మండలంలో పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మండలం లోని రామదాసుకండ్రిగ పంచాయతీ నాయుడుపాళెంలో 16 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లతో పాటు ఆర్వో ప్లాంటును ఆయన ప్రారంభించారు. మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక తొలిసారి తమ గ్రామంలో పర్యటించిన సోమిరెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికిన నాయుడుపాళెం వాసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో కుప్పకూలిన వ్యవస్థలను టీడీపీ కూటమి ప్రభుత్వం తిరిగి గాడిలో పెడుతోంది. ఏ శాఖ పరిధిలో ఆ శాఖకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్లలో సబ్సిడీ రుణాల పంపిణీ తిరిగి ప్రారంభమైంది. ఇరిగేషన్ కాలువలను పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోంది. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.

















## ఉచిత మినరల్ డ్రింకింగ్ వాటర్ కేంద్రం ప్రారంభం







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 18)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని కంభం సెంటర్లో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి గసహకారంతో హాస్పిటల్ వద్ద ఆల్ అలీ అమానత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ డ్రింకింగ్ వాటర్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ ఇమ్మడి కాశీనాథ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## పొదిలి ఎఎంసి ఛైర్మన్‌కు సత్కారం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 18)

పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన సయ్యద్ ఇమామ్ సాహెబ్‌ను శుక్రవారం సాయంత్రం హబీబుల్లా సేవా సంస్థ చైర్మన్ కరీముల్లా బేగ్ కలిసి అభినందించారు. పూలమాల వేసి దుశ్శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఏఎంసీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఏజిపి షేక్ షబ్బీర్, హబీబుల్లా సేవా సంస్థ ప్రతినిధులు రబ్బానీ, మౌలానా, గౌస్ మొహిద్దీన్, ఎం మదార్ వలి, తదితరులు ఉన్నారు.



## నెల్లూరు జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

### జిల్లా ప్రత్యేక అధికారి యువరాజ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 18)

జిల్లాలోని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసే నెల్లూరు జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించాలని జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ యువరాజ్ అధికారులను సూచించారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆనందతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన ద్వారా మాత్రమే రెవిన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ప్రజా విజ్ఞప్తులు ద్వారా ప్రజల నుంచి వచ్చే అర్జీలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో కలిసి పని చేస్తేనే జిల్లా అభివృద్ధి చెందుతుందని అప్పుడే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని ఆయన పేర్కొన్నారు.



# శ్రీగిరి నిలయునికి మేల్ చాట్ వస్త్రాల సమర్పణ

### శ్రీగిరి గో క్షేత్రంలో వయో వృద్ధుల కోసం లిఫ్ట్ ఏర్పాటు
### శనివారం శ్రీగిరిలో వసంతోత్సవం
### ప్రముఖ గాయకులు
### దివంగత గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్‌కు అన్నమయ్య సంకీర్తనలతో నివాళి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శుక్రవారం ఒంగోలుకు చెందిన ఊసా ప్రవీణ్ కుమార్, శ్రావణి దంపతులు మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు వేద పండితులు ప్రవీణ్ కుమార్ దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ప్రవీణ్ కుమార్ దంపతులను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి , ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు , ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారితోపాటు శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ అభినందించారు.

**శ్రీగిరి గో క్షేత్రంలో వయో వృద్ధుల కోసం లిఫ్ట్ ఏర్పాటు :**

– శ్రీగిరి దేవస్థానానికి అనుబంధమైన శ్రీగిరి గో క్షేత్ర భవనంలోని రెండవ ,మూడవ అంతస్తులలో జరిగే ధార్మిక , శుభ కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేసే వారిలో వయోవృద్ధులు ఇతర ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి ఉపయోగ పడేలా.. వారు సులభంగా రెండవ, మూడవ అంతస్తుకు చేరుకో గలిగేలా శ్రీగిరి నిర్వాహకులు లిఫ్ట్ సౌకర్యాన్ని కల్పించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ముఖ్యఅతిథిగా పాల్గొని లిఫ్ట్ సౌకర్యాన్ని ప్రారంభించారు.

**శ్రీగిరిలో శనివారం వసంతోత్సవం :**

శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ శనివారం శ్రీవారికి వసంతోత్సవం నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి , ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు. ఉదయం శ్రీవారికి సహస్ర నామార్చన విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం శ్రీవారికి వసంతోత్సవం ఊంజల సేవతో పాటు ప్రముఖ గాయకులు దివంగత గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ స్మృత్యర్థం నివాళి కార్యక్రమం నిర్వహిస్తారు. బొల్లాపల్లి వెంకట ఫణిదీప్తి బృందం అన్నమయ్య సంకీర్తనల ఆలాపనతో బాలకృష్ణ ప్రసాద్‌కు నివాళి ఘటిస్తారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com